




కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మినిమం పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, చీకటి చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉవ్వెత్తున సాగిన కార్మిక కర్షక 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులుతో తిరుపతి జిల్లావాసులు

జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలివ్వాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై నిర్లక్ష్యం వీడి రూ. 5లక్షలు మంజూరు చేయాలని సిపిఎం, సిపిఐతో పాటు పలు రాజకీయ పార్టీలు డిమాండు చేశాయి. స్థానిక బైరాగిపట్టెడలోని సిపిఐ కార్యాలయంలో అఖిలపక్షంతో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, ఆర్‌పిఐ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ జగనన్న కాలనీలు ఎంఎల్‌లకు వరంగా, పేదలకు శాపంగా మారాయన్నారు. పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చని ద్రోహిగా జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. జగనన్న కాలనీలో భూములను వైసిపి నాయకులకు విక్రయాల ద్వారా కోట్లాది రూపాయలను కట్టబెట్టారని ధ్వజమెత్తారు. గతంలో వామపక్ష పార్టీలు అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ భూములపై పోరాడి పారదర్శకంగా పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. జగనన్న ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలని, పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం కేటాయించాలన్నారు. జగనన్న ఇళ్లు నిర్మించుకునే వారు సిమెంట్, స్టీల్, ధరలు కూలీ ఖర్చులు విపరీతంగా పెరగడంతో ఇంటి నిర్మాణానికి దాదాపు 7 లక్షలు అవుతుండంతో లబ్ధిదారులు అప్పుల పాలవుతున్నారని తెలిపారు. ఇళ్లపేరుతో దేశంలోనే ఏ ముఖ్యమంత్రి ఇలాంటి దోపడీకి పాల్పడలేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు మేనమామని అని చెప్పే జగన్ వారికి లబ్ధిచేకూర్చే 27 సంక్షేమ ప థకాలను రద్దు చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆదానిపై ఉన్న ప్రేమ రాష్ట్ర ప్రజలపైన లేదని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు హరినాథ్‌రెడ్డి, తిరుపతి మాజీ ఎంఎల్‌ఏ, టిడిపి నాయకురాలు సుగుణమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ఇంటిపట్టాల పంపిణీ ఆర్భాటంగా జరిగిందే తప్పా, జగనన్న కాలనీల్లో 10 శాతం పేదల ఇంటినిర్మాణాలు జరిగిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ప్రజల సొమ్ముతో నిర్మించిన టిడ్కో ఇళ్లను ఇంత వరకు పంపిణీ చేయలేదని, ప్రజాధానాన్ని దుర్వినియోగం చేయడం జగన్ ప్రభుత్వానికి తగదన్నారు. ప్రస్తుతం పెరిగిన గృహ నితాన్యవసర వస్తువుల ముడిసరుకులు ధరలతో పోలిస్తే ప్రభుత్వం ఇస్తున్న రూ.180 లక్షల ఏ మూలకు సరిపోదన్నారు. ఈ మొత్తాన్ని 5 లక్షలకు పెంచాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్, టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నదియా, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అద్యక్షులు ఉదయ్‌కుమార్, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు శ్రీరాములు, ఆటో యూనియన్ నాయకులు శివ, ప్రజానాట్యమండలి నాయకులు జింక నాగరాజు, పద్మనాభరెడ్డి, గోవిందస్వామి, ప్రమీల, అఖిల, సూరి, ప్రవీన్, ఓం రాజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వి.నాగరాజు

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయులు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావ్‌పూలేలు కారణ జన్మలని, బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని రిజర్వేషన్ల అమలుకు నాంది పలికారని ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి ఉత్సవాలను తిరుపతి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ పార్కులోని విగ్రహానికి కె.నారాయణస్వామి, పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె రోజా, కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. మంత్రి ఆర్‌కె రోజా మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సంఘసంస్కర్తగా, పరిపాలనా దక్షుడిగా అఖండ భారతావనికి విశేష సేవలందించారన్నారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటే ఎంతో ఇష్టమైందని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలె జన్మించారన్నారు. బలహీనవర్గాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. జేసీ డికె బాలాజీ, అడిషనల్ ఎస్‌పి కులశేఖర్, ఎస్‌సి వెల్ఫేర్ అధికారి చెన్నయ్య, పలు సంఘాల నాయకులు నరేంద్రబాబు, వెంకటరత్నం, రాజా, సంధ్యమధు, విజయ్‌కుమార్ పాల్గొని బాబు జగ్జీవన్‌రామ్ జీవిత విశేషాలను వివరించారు. బలిజ జెఏసి అధ్యక్షులు నీలం బాలాజీ, కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించారు.

మహతిలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఉస్మానియా వర్సిటీ ఫాకల్టీ ఆఫ్ లా డీన్ ఆచార్య గాలి వినోద్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. బాబూజగ్జీవన్‌రామ్ తన 52 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో తరతమ బేధాలు లేకుండా అందరికీ విశేషంగా సేవలందించిన అజాతశత్రువని కొనియాడారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా దేశంలో హరిత విప్లవం తీసుకొచ్చి దిగుబడులు పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, తిరుపతి క్రైం సిఐ పి.సుమతి ప్రసంగించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు డాక్టర్ ఎం.భిక్షునాయక్ బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డిప్యూటీ ఈవోలు స్నేహలత, ఆనందరాజు, జగదీశ్వరి, ఇఇ మనోహరం పాల్గొన్నారు.



మహతిలో జరిగిన కార్యక్రమంలో...

ఓటర్ 'పవర్' ఏంటో చూపించారు..!

శభాష్ లీలాప్రసాద్ : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఓటర్లకు లీలాప్రసాద్ ఆదర్శమని, ఓటరు పవరేంటో తన ఫిర్యాదు ద్వారా తెలియజేశారని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అభినందించారు. ప్రతి ఓటరూ లీలాప్రసాద్‌లా స్పందిస్తే ఎన్నికల్లో అక్రమాలకు చెక్ పెట్టినట్లవుతుందన్నారు. తిరుపతి ఎంకెనాయుడు కాలనీలో నివసిస్తున్న లీలాప్రసాద్ టిటిడి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకున్నారు. అయితే తనను 'నాట్ ఆన్ ఇండియన్ సిటిజన్ మే బి రిజెక్టెడ్' అని చూపింది. తిరుపతిలో నివాసం లేని కారణంగా ఓటును తిరస్కరిస్తున్నట్లు ఎలక్షన్ వెబ్‌సైట్‌లో పెట్టారు. గత మూడు ఎన్నికల నుంచి తాను ఓటు వేస్తున్నానని అధికారులను సంప్రదించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. తనకు జరిగిన అన్యాయంపై రాష్ట్రపతికి, ఎన్నికల కమిషన్‌కు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై తీవ్రంగా స్పందించిన ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు, రిటర్నింగ్ అధికారికి పరిశీలించి తగు చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఉరుకులు పరుగులతో అధికారులు జరిగిన పొరబాటును పరిశీలించారు. కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పొరబాటు జరిగిందని గుర్తించారు. సంబంధిత వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించడంతో ఇపుడు లీలాప్రసాద్ చుట్టూ సంబంధిత ఉద్యోగులు కాళ్లరిగేలా తిరుగుతూ తమను కాపాడాలని వేడుకుంటున్నారు. లీలాప్రసాద్‌లా ఫిర్యాదు చేయడం, ప్రశ్నించడం ప్రతి ఓటరు అలవరచుకుంటే సాధ్యమైనంత మేరకు అక్రమాలను అడ్డుకున్నట్లు అవుతుందని, నకిలీ ఓట్లు అరికట్టడానికి, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించవచ్చని పేర్కొన్నారు.



జూన్ నాటికి తిరుపతి ఐఐటి క్యాంపస్ సిద్ధం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఈ ఏడాది జూన్ 30 నాటికి తిరుపతి ఐఐటి క్యాంపస్‌లో నిర్మాణాలన్నింటినీ సిద్ధం చేసి అప్పగిస్తామని విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుభాష్ సర్కార్ వెల్లడించారు. రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ ఎంపీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ తిరుపతి ఐఐటి క్యాంపస్‌లో నిర్మాణ పనులు ఈనెలాఖరులోగా పూర్తి కావలసి ఉందని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి దేశంలోని ఐఐటిలు అన్నింటికి కలిపి రూ.9361 కోట్లను కేటాయించినట్లు మంత్రి చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తమకు రూ.407 కోట్లను కేటాయించవలసిందిగా తిరుపతి ఐఐటి యాజమాన్యం కోరింది. అయితే తిరుపతి ఐఐటికి ఎంత మొత్తం కేటాయించాలన్న అంశం ఇంకా మంత్రిత్వ పరిశీలనలోనే ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఐఐటిలకు కేటాయించిన రూ.9361 కోట్ల నుంచే సిబ్బంది జీతభత్యాలు, పెన్షన్లు, స్కాలర్‌షిప్‌లు, కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలు, చిన్న చిన్న పరికరాలు, లైబ్రరీ పుస్తకాలు, వడ్డీ చెల్లింపులు వంటి వాటి చెల్లింపుల కోసం ఉద్దేశించినవని మంత్రి చెప్పారు.

ఫ్లిప్‌కార్ట్‌లో వ్యాపారి దివాస్ ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి సిటి



కిరాణా సభ్యుల కోసం అన్ని ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్‌లో వ్యాపారి దివస్ ప్రారంభించినట్లు ఆ సంస్థ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్‌ఎన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బి ప్లాట్‌ఫారమ్‌లో తన సభ్యులకు పొదుపు, లాభాలను వేగవతం చేసే లక్ష్యంతో కంపెనీ వార్షిక ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ అయిన వ్యాపారి దివస్‌ను ఏప్రిల్ 3 నుంచి 9వ తేది వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ క్యాంపెయిన్ అన్ని ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ స్టోర్‌లలో, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో వినియోగించుకోవచ్చన్నారు. స్టేపుల్స్, పర్సనల్, హోమ్ కేర్, ఫుడ్, పానీయాలతో సహా అనేక వర్గాలలో అద్భుతమైన డీల్‌ను అందిస్తుందన్నారు. టుటేగా పాయిదే కా రికార్డ్ అనే ట్యాగ్‌లైన్‌తో, డిస్కవరీ జోన్, వ్యాపారి దిఆవన్ స్పెషల్, బైవన్ గెట్ వన్ ఆఫర్, ఫ్లాష్ డీల్స్ తదితర అనేక ఆకర్షణీయమైన ఆఫర్లను ఈ క్యాంపెయిన్‌లో అందిస్తున్నామన్నారు. దీనితో పాటు మొదటిసారిగా ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ యాప్, ఇన్-స్టోర్ కొనుగోళ్లు రెండింటిపై సభ్యులకు రూ.9వేల వరకు హామీ ఇచ్చే క్యాష్‌బ్యాక్ ఉంటుందన్నారు. దీన్ని ప్రతి కిరాణా సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కంప్యూటర్ సైన్స్‌లో స్వాతికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగం పరిశోధక విద్యార్థి పి. స్వాతికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ విభాగం డీన్ ఆచార్య కొలకలూరి మధుజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగాపు ఆచార్యులు ఎస్. జ్యోతి మార్గదర్శకత్వంలో "ఐడెంటిఫైయింగ్ డయాబెటిక్ రెటీనోపతి యూజింగ్ బిగ్ డేటా అనలైటిక్స్ బేస్డ్ ఆన్ లాంగ్ నాన్ కోడింగ్ అండ్ సర్కులర్ ఆర్‌ఎన్‌ఎ 'ఎస్ " అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ఇందుకుగాను ఆమెకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు వెల్లడించారు. స్వాతి పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధన వ్యాసాలను ప్రచురించినట్లు తెలిపారు.

రాజేష్ మిట్టల్‌కు శ్రీసిటీ ఎమ్‌డీ అభినందనలు

ప్రజాశక్తి -వరదయ్యపాలెం



ఇసుజు మోటార్స్ ఇండియా (ఐఎంఐ) ప్రెసిడెంట్ గా నియమితులైన రాజేష్ మిట్టల్ కు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందనలు తెలిపారు. ఆయన మిట్టల్ కు పంపిన సందేశంలో, ప్రెసిడెంట్ నియామకం సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. తమ మధ్య వ్యాపార బంధాన్ని మెరుగుపరచడానికి కషి చేయగలరని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐఎంఐ యొక్క పురోగతికి తాము తమ మద్దతు, సహాయాన్ని అందిస్తామన్నారు. ఇసుజు ఉత్పత్తులు దేశీయ మార్కెట్‌లో, అలాగే విదేశాలలో అగ్రగామిగా ఎదగాలని కోరుకుంటున్నామని అన్నారు. నూతన పదవితో అన్ని విధాలా విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

చింతలచేను 'మాస్టర్‌ప్లాన్' రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

కొత్త రోడ్ల నిర్మాణాలతోనే తిరుపతి నగరంలో నూతన శకం ప్రారంభమవుతుందని తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. తిరుపతి సుబ్బలక్ష్మి సర్కిల్ వద్ద నుండి నూతనంగా నిర్మించిన సామవాయి మార్గ్‌ను (చింతలచేను రోడ్డును) బుధవారం మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణలతో కలిసి ప్రారంభించారు. ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ పాతిక సంవత్సరాలుగా ఇరుకు రోడ్డుగా ఉన్న ఈ ప్రాంతంలో ప్రయాణించడానికే ఇబ్బంది పడుతున్న ప్రజల బాధలను చూసి కౌన్సిల్ ఒక మంచి పరిష్కారాన్ని ఎంచుకుని 80 అడుగుల రోడ్డుగా కొత్తగా నిర్మించిందన్నారు. ఈ ఒక్క రోడ్డేగాక తిరుపతిలో 13 మాస్టర్‌ప్లాన్ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. తిరుమల శాసన ఆధారాల ప్రకారం తిరుమల గర్భగుడిలో ప్రతిష్ఠింప చేసిన భోగ శ్రీనివాసమూర్తి విగ్రహాన్ని బహుకరించిన పల్లవ రాణి సామవాయి పేరును ఈ చింతలచేను రోడ్డుకు సామవాయి మార్గ్ గా మునిసిపల్ కార్పొరేషన్ నామకరణం చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ 6 కోట్ల 50 లక్షలతో ఈ రోడ్డును, అదేవిధంగా 7 కోట్ల 25 లక్షలతో పూర్తి చేయబడిన అన్నమయ్య మార్గ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి తప్పించడానికి, తిరుపతి అభివద్ధికి చేపట్టిన ప్రధాన పని మాస్టర్ ప్లాన్ రోడ్లను నిర్మించడమేనన్నారు. నూతన రోడ్ల ప్రారంభంలో ముందుగా పూజలు నిర్వహించి, శుభ సూచికంగా పావురాలను గాల్లోకి వదిలారు. మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటి సభ్యులు ఎస్.కె.బాబు, నరసింహాచారి, అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్ పాల్గొన్నారు


'అప్పర్ పాస్ బ్రిడ్జి'కి భూమిపూజ

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 25వ డివిజన్ లో సుమారు 48 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న కస్తూరిబాయ్ వీధి నుండి కర్నాల వీధులను కలుపుతూ అప్పర్ పాస్ బ్రిడ్జి పనులకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 25వ డివిజన్లో రైల్వే అండర్ బ్రిడ్జ్ కనెక్టివిటీ రోడ్డుకి భూమి పూజ చేయడం జరిగిందని, సుమారు 48 లక్షల రూపాయల వ్యయంతో బుధవారం నుండి పనులు ప్రారంభం చేస్తున్నామని, రెండు నెలల్లో పనులు పూర్తి చేసే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. ఆర్.సి.రోడ్డు రైల్వే అండర్ బ్రిడ్జి ఉన్నందువల్ల కస్తూరిబాయి వీధి నుండి కర్నాల వీధికి కలుపుతూ అప్పర్ పాస్ బ్రిడ్జి నిర్మిస్తామని ప్రజలకు అందుబాటు తీసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఉప మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, 25 వ డివిజన్ కార్పొరేటర్ నరసింహ చారి, టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, వై.యస్.ఆర్.సి.పి నాయకులు ప్రసాద్, సునీల్ చక్రవర్తి పాల్గొన్నారు.



ఘనంగా ఎంఎల్‌ఏ పుట్టినరోజు సంబరాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి



తిరుపతి ఎంఎల్‌ఏ భూమన కరుణాకర్‌రెడ్డి జన్మదిన సంబరాలను బుధవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు కూడళ్లలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులు అన్నదానాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. బొమ్మగుంట వద్ద వైఎస్‌ఆర్‌సిపి నాయకులు బొమ్మగుంట రవి ఆధ్వర్యంలో ఉదయం సుమారు1200 కుటుంబాలకు స్వీట్లు పంచారు. మధ్యాహ్నం 500 మంది పేదలకు చికెన్ బిర్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దాము, చిరంజీవి, అబ్దుల్, సుబ్రమణ్యం, శంషేర్, సోము, చెంగల్రాయులు, చైతన్య, తదితరులు పాల్గొన్నారు. రుయా ఆసుపత్రి ప్రాంగణంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయరు ముద్రనారాయణ ఆధ్వర్యంలో రోగులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రోగులకు, వారి సహాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మేయరు డాక్టరు శిరీషా, దొరైరాజు, సతీష్, ఎస్‌కె.బాబు. అంజనేయులు, నీలం బాలాజీ పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

ప్రజాశక్తి -తిరుమల

గత మూడురోజులుగా తిరుమలలోని వసంతోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్న సాలకట్ల వసంతోత్సవాలు బుధవారం కన్నుల పండుగగా ముగిశాయి.తొలిరోజు, రెండవరోజు శ్రీ మలయప్ప స్వామివారు తన ఉభయ దేవేరులతో కూడి వసంతోత్సవంలో పాల్గొన్నారు. చివరిరోజున శ్రీ భూ సమేత మలయప్పస్వామితో పాటు శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామివారు, శ్రీరుక్మిణీ సమేత శ్రీకష్ణస్వామివారు వసంతోత్సవ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయ్యర్‌స్వామి, చిన్నజీయ్యర్‌స్వామి, ఈవో ఏవి ధర్మారెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో రమేష్ బాబు పాల్గొన్నారు.

అసెంబ్లీలోకి వెళ్లాలని 'ఆశ'

కీలక నియోజకవర్గాలపై కసరత్తు
తిరుపతిలో పవన్ పోటీ చేస్తారని చర్చ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'ఈసారి ఎలాగైనా అసెంబ్లీలోకి వెళ్లాలి' అని జనసేనాని పవన్‌కల్యాణ్ పట్టుదలతో ఉన్నట్లుగా ఉంది. ఈ నేపథ్యంలో పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాలు, సామాజికవర్గం కీలకంగా ఉన్న నియోజకవర్గాలను గుర్తించే పనిలో అధినాయకత్వం కసరత్తు చేస్తోంది. గత ఎన్నికల్లో అధినేత పవన్‌కల్యాణ్ రెండు నియోజకవర్గాల్లో పోటీచేసి ఓడిపోవడం ఆ పార్టీకి ఇబ్బందిగా మారింది. విపక్షాలకు ప్రధాన ప్రచార అస్త్రంగా మారిపోయింది. ఈ పాయింట్‌ను పదేపదే ఎత్తుతూ జనసేన స్థాయిని తగ్గించేలా ప్రత్యర్థులు విమర్శలు చేస్తున్నారు. దీంతో ఈసారి 2024 ఎన్నికల్లో ఎలాగైనా తిరుపతి నియోజకవర్గం నుంచి పవన్‌కల్యాణ్ పోటీచేస్తే ఎటువంటి పరిస్థితుల్లోనూ విజయం సాధించాల్సిందే అని కార్యకర్తలు పట్టుదలతో ఉన్నారని చర్చ నడుస్తోంది. ఓ రకంగా ప్రతిష్టాత్మకంగా ఈసారి జనసేన తిరుపతిలో కసరత్తు చేయనున్నట్లుగా తెలుస్తోంది.


సొంత నియోజకవర్గం హ్యాండ్ ఇచ్చినా చిరంజీవిని ఆదుకున్న తిరుపతి నియోజకవర్గం ఈసారి పవన్‌కల్యాణ్‌కు విజయం కట్టబెడుతుందని జనసైనికులు అంచనా వేస్తున్నారు. కాపులు, బలిజలు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో తిరుపతి ఒకటి. గత ఎన్నికల్లో ఈ స్థానం నుంచి పోటీచేసిన భూమన కరుణాకర్‌రెడ్డి అంత బలంగా జగన్ వేవ్ వీచినా కేవలం 700 ఓట్లతో బయట పడ్డారు. ఇక్కడ జనసేన అభ్యర్థి భారీస్థాయిలో ఓట్లు తెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ కాపు అభ్యర్థిని నిలబెట్టడంతో ఓట్లు చీలిపోయి భూమన గెలిచారన్నది విశ్లేషణ. అందుకే ఈ స్థానాన్ని పోటీచేస్తే గెలుపు తథ్యమని లెక్కలు వేసుకున్న జనసేన అధినాయకత్వం ఈసారి తిరుపతి నుంచే పవన్ పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. జనసేనకు ఈసారి ఎన్నికలు కీలకంగా మారబోతున్నాయి. అభిమానుల ఆదరణతో పాటు ఈసారి సామాజికవర్గం మద్దతు జనసేనకు బలంగానే ఉందన్న ఆశ ఆ పార్టీలో ఉంది. అందుకే పవన్ పోటీ చేసేందుకు తిరుపతిలో పెద్దఎత్తున కసరత్తు జరుగుతుందని సమాచారం.

బొజ్జల పాలన తిరిగి తెస్తా..!


సుధీర్ పాదయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి/తొట్టంబేడు

'నేను ఎమ్మెల్యే అయితే ప్రజలను కడుపులో పెట్టుకుని చూసుకుంటా.. నాన్న, చిన్నాన్నకు చెడ్డ పేరు రానివ్వను.. అభివద్ధే అజెండాగా ముందుకు పోతా..మా కుటుంబానికి అండగా నిలిచిన కార్యకర్తలందరికీ అండగా ఉంటా..అందుకే మీ ఆశీస్సుల కోసం మీ ఇంటి ముంగిటకు వచ్చాను. పెద్ద మనసుతో నన్ను ఆశీర్వదించండి" అని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమానికి బుధవారం ఆయన తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం చిన్నసింగమాలలో శ్రీకారం చుట్టారు. మొదట శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో తల్లి బొజ్జల బందమ్మ, కుటుంబ పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం తన సతీమణి రిషితతో కలసి శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు. అక్కడ నుంచి నేరుగా చిన్నసింగమాలకు చేరుకుని వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆ తరువాత చిన్నసింగమాలలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో విజయం కోసం తనను ఆశీర్వదించాలని వారిని కోరుకున్నారు. ఇంటింటి ప్రచారం తరువాత చిన్నసింగమాల గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రసంగించారు. చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టానని చెప్పారు. సార్వత్రిక ఎన్నికలు ఇంకా ఏడాది ఉన్నాయనీ, అప్పటి వరకు ప్రజల్లోనే ఉండాలనే ఉద్దేశ్యంతో 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నారా లోకేష్ ఎండకు, వానకు తిరుగుతుంటే మనం ఇంట్లో కూర్చోవడం మంచిది కాదన్నారు. ఆయనలా ప్రతి కార్యకర్తా కష్టపడాలన్నారు. అందుకే తాను ఇంటింటికీ తిరగాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బందమ్మ, బొజ్జల రిషిత, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహయాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు, రావిళ్ల మునిరాజా నాయుడు,రాష్ట్ర కార్యదర్శులు గుమిపూడి దసరాధచారి, రెడ్డివారి గురువారెడ్డి, చెంచయ్యనాయుడు, రవీంద్రారెడ్డిగారి రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళాభివృద్ధికే వైసీపీ సంక్షేమ పథకాలు



ప్రజాశక్తి- దొరవారిసత్రం: అన్ని విధాలుగా మహిళలు అభివృద్ధి చెందాలని.. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. బుధవారం దొరవారిసత్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట తెంగామల్ల ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, దొరవారిసత్రం మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రమేష్, ఎంపీడీవో సింగయ్య, ఏపీఎం పద్మావతి, ఎంపీటీసీలు, సర్పంచులు, సీసీలు నారాయణ చంద్రయ్య ఉష, పోలమ్మ, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌బికెఆర్ఐఎస్‌టిలో క్రీడా పోటీలు



ప్రజాశక్తి -కోట: విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో వార్షిక క్రీడా పోటీలను కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల వీడీ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ గత నెలరోజుల నుంచి పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమం జగన్‌కే సాధ్యం

ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని దిగువచావలి గ్రామంలో బుధవారం బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేవా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ నాస్యం ప్రెస్మిళ్ల, రఘునాయుడు, కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సుధాకర్, చైతన్య కష్టారెడ్డి, మధు నాయుడు, సురేష్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో సీసీ కెమెరాలు



ప్రజాశక్తి-నాగలాపురం: సురుటుపల్లిలోని శ్రీ పళ్లికొండేశ్వరస్వామి దేవస్థానంలో సత్యవేడు సీఐ శివకుమార్‌రెడ్డి, దేవాదాయ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆలయ ఛైర్మన్ మునిచంద్రశేఖర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు.

శాంతి స్థాపనలో పీఠాధిపతులదే కీలకం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సమాజంలో శాంతిని నెలకొల్పడంలో పీఠాధిపతులది కీలకపాత్రని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక బ్రహ్మాశ్రమ 25వ ఆరాధనోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి విచ్చేసిన పలువురు పీఠాధిపతులను కలిసి వారు చేస్తున్న సేవలను కొనియాడారు. వారిని జ్ఞాపికలు, వస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, అడ్వకేట్ దశరధరామిరెడ్డి, ప్రసాద్ నాయుడు, రత్నం రెడ్డి, ముత్యాల వెంకటకృష్ణ, పెరుమాళ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అల్లు అర్జున్ కోసం పూజలు

ప్రజాశక్తి-గూడూరు రూరల్: ఈనెల 8వ తేదీన అల్లు అర్జున్ జన్మదినం సందర్భంగా బుధవారం ఆల్ ఇండియా అల్లు అర్జున్ ఫాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బన్నీ శివ, గని, మణి, అఖిలేష్, గంగాధగర్, ముని, చింటూ, కార్తీక్, సుమంత్, నాని, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే మైనార్టీల సంక్షేమం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మైనారిటీల సంక్షేమం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని నగరి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి హమీద్ బాషా అన్నారు. టీడీపీ హయాంలో ఇఫ్తార్ విందు భక్తిశ్రద్ధలతో నిర్వహించే వారమని.. వైసీపీ ప్రభుత్వం తూతూమంత్రంగా చర్యలు చేపడుతోందన్నారు. రంజాన్ సందర్భంగా మసీదుల అభివద్ధికి, శుభ్రతకు ప్రత్యేక నిధులను విడుదల చేసి రంజాన్ తోఫా ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడికే దక్కుతుందని తెలిపారు.

టీడీపీ హయాంలోనే అభివృద్ధి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: టీడీపీ హయాంలోనే అభివృద్ధి పనులు జరిగాయని.. నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ అన్నారు. ఆయన ఆదేశాల మేరకు బుధవారం పుత్తూరులోని 22 వార్డులో ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. చిత్తూరు పార్లమెంటరీ టీఎన్‌టీసీ అధ్యక్షులు రావిళ్ళ మాధవ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, హనుమంత నాయుడు, జయచంద్ర నాయుడు, వెంకటేశు, ఈశ్వర్ యాదవ్, చిట్టి యాదవ్, చీరల మోహన్, హమీద్ బాషా, గురు, దొరసామి, నాగరత్నం, రజిని, మోహన పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట మండలం అన్నాసంపల్లిలో మృతిచెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబ సభ్యులను బొజ్జల బందమ్మ బుధవారం పరామర్శించారు. సుబ్రహ్మణ్యంరెడ్డి భార్య రతీదేవి మృతిచెందడంతో నివాళులార్పించారు. నాయకులు గురుదేవ్ యాదవ్, మునిచంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, మునస్వామినాయుడు, వెంకటేష్ చౌదరి, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి నివాళులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాలిటికి చెందిన టీడీపీ కార్యకర్త ఆనందయ్యయాదవ్ అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్, పిళ్లారిపట్టు గ్రామానికి వెళ్లి ఆనందయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. చిత్తూరు పార్లమెంటరీ బీసీసెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, నాయకులు పాల్గొన్నారు.

భారతజాతి ఆణిముత్యం బాబు జగ్జీవన్‌రామ్



గూడూరు ఆర్డీవో కార్యాలయంలో




బుచ్చినాయుడుకండ్రిగలో..



పుత్తూరులో ...



తిరుపతిలో...



నాగలాపురంలో...

ప్రజాశక్తి-గూడూరు: సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన జనహృదయ నేత, సమసమాజ స్థాపనకై కృషి చేసిన మహనీయుడు.. గొప్ప రచయిత, గొప్ప రాజకీయ వేత్త భారత జాతి ఆణిముత్యం బాబూ జగ్జీవన్ రామ్ అని గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఆయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోట: ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, దళిత చిహ్నం, సమ సమాజ స్థాపనకై కృషి చేసిన కషీవలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కోట తహశీల్దారు పద్మావతి అన్నారు. బుధవారం తహశీల్దారు కార్యాలయంలో ఆయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు మల్లికార్జునరావు, సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్, వీఆర్‌వో నవీన్, మోషీన్, కమల, సాయి శరణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలో జగిరిన బాబూజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఈతముక్కల వెంకట్రామయ్య , భాస్కర్ గౌడ్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



చిన్నగొట్టిగల్లులో..

చిన్నగొట్టిగల్లు: భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ గొప్ప రాజకీయ వేత్తని ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచులు మునిరామ్, మనోహర్, నాయకులు కొండారెడ్డి, లోకనాథరెడ్డి పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక బస్టాండు ఆవరణలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాఘవులు, టీడీపీ మండలాధ్యక్షులు సుధాకర్‌నాయుడు ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సత్యవేడు నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బీటెక్ రవి, కార్యక్రమంలో సర్పంచి సుబ్రహ్మణ్యం యాదవ్ రమేష్, కిరణ్, సుబ్బారావు పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, చెంచురామయ్య, ఇజ్రాయిల్, వెంకటేశ్వరరాజు, రహీం, మట్టం శ్రావణి, భారతి, నరసింహులు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బుధవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని రిజిస్ట్రార్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద జయంతి వేడుకలు జరిగాయి. అంబేద్కర్ ట్రస్ట్ భవన్ కార్యదర్శి అపరంజి , ట్రస్ట్ భవనం కోశాధికారి కుప్పయ్య, దళిత పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, పుత్తూరు ఎంపీపీ మునివేలు, ప్రభాకర్, కౌన్సిలర్ బాలమురుగన్, , వేణు, గౌరీశంకర్, నాగేంద్రరావు, సుదర్శన, విజయ్‌కుమార్, సెల్వరాజ్, కష్ణమూర్తి, మురళి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురం: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని నాగలాపురం సర్పంచ్ సుధా చిన్నదొరై అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు అపరంజి రాజు, సురేష్, అలగేషన్, దేశప్పన్, సురేష్ శెట్టి, చిరంజీవి, మహేష్, సుగుణ రాముడు పాల్గొన్నారు.

బాలాయపల్లి: బాలాయపల్లిలో టీడీపీ నాయకుడు రాయి సత్యంనాయుడు ఆధ్వర్యంలో బుధవా రం మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, కూరపాటి రామచంద్ర నాయుడు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్: బైరాగిపట్టెడలోని బాబు జగ్జీవన్‌రామ్ పార్క్‌లో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను సీపీఎం, సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకలు హరినాథ్‌రెడ్డి, విశ్వనాథ్, జయచంద్ర, మాధవ్, బీజేపీ నాయకులు డాక్టర్ శ్రీహరి రావు, కాంగ్రెస్ నాయకులు, టీటీడీ ఉద్యోగులు, దళిత నాయకులు పీసీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కేశవాయన గుంట ఉద్యానవనంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు తమటం వెంకట నరశింహులు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లీలా శ్రీనివాస్, ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేంద్రబాబు, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, ఓబిసి సెల్ నాయకుడు గోపీగౌడ్, మాంగాటి గోపాల్ రెడ్డి, పార్ధసారధి రెడ్డి, గోవిందరాజులు, పిసిసి ఎస్సి సెల్ జిల్లా ఛైర్మన్ గౌడ్ పేరు చిట్టిబాబు పాల్గొన్నారు.



బాలాయపల్లిలో..

నేర వార్తలు

అగ్నిప్రమాదంలో గుడిసెలు దగ్ధం



తిరుపతి అర్బన్ -ప్రజాశక్తి: తిరుపతి రూరల్ చెర్లోపల్లి పంచాయతీలోని తాటితోపు సమీపంలో సురేంద్ర ఆసుపత్రి వెనుక ఉన్న గుడిసెలు అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. వలస కార్మికులు ఉంటున్న 20 అడుగుల పొడవున్న మూడు గుడిసెలు కాలిపోయాయి. ఇంట్లో గ్యాస్ సిలిండర్లు మూడు పేలడంతో ఒకేసారి మంటలు చెలరేగాయి. ఎంఆర్‌పల్లి పోలీసులు, ఫైర్ స్టేషన్ అధికారులు చేరుకుని మంటలను అదుపు చేశారు.

8 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి మండలం భాకరాపేట రేంజ్‌లో 8 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి బందం చంద్రగిరి మండలం భాకరాపేట రేంజ్ నుంచి మంగళవారం రాత్రి కూంబింగ్ చేపట్టారు. నాగపట్ల బీట్ పరిధిలోని సచ్చినోడి బండ ప్రాంతానికి చేరుకోగా కొందరు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. పోలీసులకు గుర్తించి దుంగలను పడేసి పారిపోయారు. ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించి ఎస్ఐ మోహన్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమలనగర్ ప్రధాన మార్గం నుంచి మోడల్ కాలనీ మీదుగా మంగళం క్వార్టర్స్ మార్గాన్ని అనుసంధానం చేసే సిసి రోడ్డుకు బుధవారం చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. రూ.20 లక్షల నిధులతో పనులు చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ, రాష్ట్ర సాంప్రదాయక కళల క్రియేటివిటీ అకాడమీ డైరెక్టర్ చిలమంద మునికష్ణయ్య తెలిపారు. చిలమంద మునికష్ణయ్య, లక్ష్మీనారాయణ, సర్పంచ్ గంగారపు వరలక్ష్మి రాంబాబు, ప్రళయకావేరి నారాయణరెడ్డి, శివశంకర్ రాజు, హరికష్ణ, వసంతు, అశోక్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచులు రమేష్, ఉమాపతి, తిరుమల ప్రసాద్ బాబు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, నాయకులు బత్తల గోపి, చిట్టి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

మొహమ్మద్ ఫక్రుద్దీన్ ట్రస్టు సేవలు అభినందనీయం



ప్రజాశక్తి-గూడూరు టౌన్: మొహమ్మద్ ఫక్రుద్దీన్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్ పర్సన్ దేవసేనమ్మ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని షాదీమంజిల్‌లో మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా 786 మంది మహిళలకు చీరలు , 100 మందికి లుంగీలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్ పర్సన్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుంచి తండ్రి పేరుపై సేవా సంస్థను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మగ్దూమ్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. వారి సేవలకు గాను తాను పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.50 వేలు అందించినట్లు తెలిపారు. దర్గా వెల్ఫేర్ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ మగ్దూమ్ నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. సభాధ్యక్షుడు మొహమ్మద్ అన్వర్ మాట్లాడుతూ ఎమ్ ఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తనకు భాగస్వామ్యం కల్పిస్తున్న తమ్ముడు మగ్దూమ్‌కు అభినందనలు తెలిపారు. ఈద్గా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు షబ్బీర్ మాట్లాడుతూ నిరుపేద నిరాశ్రయులకు అండగా మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్.కాలేషా, షేక్ హాషిం సంస్థ అధ్యక్షులు మగ్దూమ్, రియాజ్ అహ్మద్, మొహమ్మద్ అన్వర్, మొహమ్మద్ మగ్దూమ్, ఈద్గా యూత్ షబ్బీర్, అర్షద్, కాలేష,షేక్ హాషిం, యస్దాని, బాబు, జమీర్, కబీర్, సందాని బాషా, కరీముల్లా, గయాజ్, గోల్డెన్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్' విజయవంతం చేద్దాం..!

పిచ్చాటూరు: ముఖ్యమంత్రి తలపెట్టిన 'మా నమ్మకం.. నువ్వే జగన్' కార్యక్రమాన్ని సమష్టిగా విజయవంతం చేద్దామని జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం నీరువాయిలో వాలంటీర్లు, గ్రామ సారథులు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. మొదటగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి భాస్కర్‌నాయుడు, విద్యార్థి విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజేంద్ర, సచివాలయం మండల కన్వీనర్ తొప్పయ్య, వైస్ ఎంపీపీ నాగభూషణమ్మ, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, నాయకులు పాల పద్మనాభం, చలపతి రాజు, వెంకటేష్, మోహన్, చంగల్రాయ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, కిరణ్ కుమార్, గోవిందస్వామి, శేఖర్, అన్బు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని.. గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. బుధవారం గూడూరులో మా నమ్మకం.. నువ్వే జగన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని..జగన్మోహన్‌రెడ్డితోనే అభివద్ధి.. సంక్షేమం సాధ్యమన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షమ పథకాలపై వివరించాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద కార్పొరేషన్ ఛైర్మన్ పొనకా దేవసేనమ్మ, సీనియర్ నాయకులు మీరా రెడ్డి , తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మనుబోలు సతీష్ రెడ్డి, గూడూరు పట్టణ వైసీపీ నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు , జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని వెస్ట్ వరత్తూరు సచివాలయం వద్ద కన్వీనర్ జయచంద్రనాయుడు అధ్యక్షతన 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ సుప్రియ, సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గుమూడి గురునాధం, సీనియర్ నాయకులు రవిరెడ్డి, ఎస్సీసెల్ నాయకులు కంచనపుత్తూరు గురవయ్య, వడ్డెర నాయకులు బాలశేఖర్, హేమంత్, దశకుమార్, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-క్యాంపస్: గ్రామాలలో ప్రజలకు అంటువ్యాధులపై అవగాహన కల్పించాలని సోషియాలజీ విభాగం విద్యార్థులకు విభాగాధిపతి ఆచార్య జానకి రామయ్య పిలుపునిచ్చారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ విభాగం విద్యార్థులకు పది రోజుల క్షేత్ర పర్యటన చంద్రగిరి మండలంలోని చెర్లోపల్లి, పుదీపట్ల, పెరుమాలపల్లి గ్రామాలలో విస్తత పర్యటన బుధవారం ముగిసింది. కార్యక్రమంలో సోషియాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ కుసుమ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రమణయ్య, డాక్టర్ శోభ, సోషియాలజీ విభాగం విద్యార్థులు, గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకగా సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి-క్యాంపస్: చంద్రగిరిలో కొలువుదీరిన శ్రీ కోదండరామస్వామి కల్యాణోత్సవం సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. బుధవారం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి చేరుకున్న మోహిత్ రెడ్డికి టీటీడీ ఏఈవో పార్థసారథి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి-రేణిగుంట: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని కేశవరెడ్డి విద్యాసంస్థల ఛైర్మన్ కేశవరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం రేణిగుంట మండలంలోని మామండూరు సమీపంలోని కేశవరెడ్డి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వడ్డెరుల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వడ్డెరలకు అన్నింటా ప్రాధాన్యమిచ్చి వడ్డెరల సంక్షేమానికి కషి చేయాలని శ్రీ బాలాజీ వడ్డెర వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి నగర పరిధిలోని జీవకోనలో శ్రీ బాలాజీ వడ్డెర వెల్ఫేర్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బాలాజీ , కార్యదర్శిగా చంద్రయ్య, వెంక టసుబ్బయ్య, కోశాధికారిగా బండి సుబ్ర మణ్యం, ఉపాధ్యక్షులుగా మదన్మోహన్, సుబ్బరాయుడు జగన్నాథం మోహన్ బాలాజీ, లీగల్ అడ్వైజర్ గా మోహన్, కీర్తిశంకర్ వెంకటప్పను ఎన్నుకున్నారు.